

# బిల్లులు అడిగితే జైలుకు పంపిస్తారా?



- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలి
- రేవంత్ పాలనలో గ్రామాలు చీకటిమయం
- ఆరుగ్యారెంటీలు, హామీలు అటకెక్కాయి..
- కాంగ్రెస్ పాలనలో పారిశుధ్యం పడకేసింది
- గ్రామాల్లో పెండింగ్ బిల్లులు ఏవి?
- గ్రామాలను చీకటి మయం చేశారు
- మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు
- మాజీ మంత్రి హరీష్ రావు
- కాంగ్రెస్, బీఎస్పీల నుంచి భారీ చేరికలు

**సిద్దిపేట, సిరి న్యూస్:** బిల్లులు అడిగినందుకు సర్పంచులను కాంగ్రెస్ సర్కారు జైలు పాలు చేసిందని.. గ్రామాల్లో పెండింగ్ బిల్లులు ఏవి అని మాజీ మంత్రి హరీష్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ.. కేసీఆర్ అభివృద్ధి పాలనను కోరుకుంటూ సిద్దిపేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయన్నారు. కుకునూరుపల్లి, గజ్వేల్, జగదేవ్‌పూర్ మండలాలకు చెందిన కాంగ్రెస్, బీఎస్పీ పార్టీల కీలక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు గజ్వేల్ లో మాజీ మంత్రి హరీష్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి హరీష్‌రావు గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ.. అవ్వ తాతలకు నెలకు 4000 పెన్షన్ ఇస్తామని బాండ్లు రాసిచ్చి, అధికారంలోకి వచ్చాక మొండిచేయి చూపారు. రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది.. యాసంగి రైతుబంధు పడలేదు, 2 లక్షల రుణమాఫీ సగం మందికి కూడా పూర్తి కాలేదు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతుందన్నారు. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ నాయకులు ఆర్భాటంగా ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అయింది .. ఒక్కరికైనా తులం బంగారం ఇచ్చారా? కొత్తవి దేవుడెరుగు, ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కూడా నెలల తరబడి పెండింగ్ లో పెట్టి పేదల పెళ్లిళ్లకు సాయం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. గతంలో సర్పంచులు చేసిన పనులకు బిల్లులు ఆపివేసి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. బిల్లులు ఇవ్వాలని అడిగిన పాపానికి సర్పంచులను జైలు పాలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. సర్పంచుల పదవీ కాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించకుండా, ప్రత్యేక అధికారుల పాలన తెచ్చి గ్రామాలను ఆగం చేశారు. గ్రామాల్లో ఖర్చులు భరించలేక పంచాయతీ కార్యదర్శులు లీవులు పెట్టి వెళ్ళిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. కనీసం స్ట్రీట్ లైట్స్ నిర్వహణ లేక గ్రామాలు చీకటిమయం అయిపోయాయి. పా రిశుధ్యం పడకేసి విషజ్వరాలు విజృంభిస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదు. పారిశుధ్య లోపం వల్లే గజ్వేల్ ప్రాంతంలో చాలామంది డెంగ్యూ వంటి విషజ్వరాలతో చనిపోయారన్నారు. ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని గుర్తు చేశారు. ఒకప్పుడు కరువు, వలసలకు నిలయమైన గజ్వేల్ ను.. దేశానికి ఆదర్శంగా, రోల్ మోడల్ గా తీర్చిదిద్దింది కేసీఆర్ రే అన్నారు. ఆ అభివృద్ధిని కాపాడుకోవాలన్నా, భవిష్యత్తులో గ్రామాలు బాగుపడాలన్నా అది మళ్ళీ కేసీఆర్ గారితోనే సాధ్యమవుతుంది. కాంగ్రెస్ నాయకులు మళ్ళీ స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామాల్లోకి వస్తున్నారు. 420 హామీలు ఇచ్చి మోసం చేసిన వారిని నిలదీయాలి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటుతో బుద్ధి చెప్పాలి, చిత్తు చిత్తుగా ఓడించాలి. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే, మళ్ళీ మనకు మంచి రోజులు వస్తాయి, అందరి కష్టాలు తీరుతాయి. పార్టీలో చేరిన వారిలో... మాజీ ఎఫ్.డి.సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దేవి రవీందర్, గ్రామ అధ్యక్షుడు ఎక్కడ దేవి శ్రీశైలం ఆధ్వర్యంలో..కుకునూరు పల్లి మండలం రాయవరం గ్రామం కాంగ్రెస్ నుండి మాజీ ఉప సర్పంచ్ గుర్రం మహేందర్, కమ్మరి రవి, బీఎస్పీ మండల్ ప్రెసిడెంట్ బక్కోళ్ల కర్ణాకర్, విలేజ్ ప్రెసిడెంట్ ఎడబాట్ల రాజు, గుర్రం పరశురాములు, గ్రామ వైస్ ప్రెసిడెంట్ పెర్క రంగస్వామి, రాగం అనిల్, రసం కార్తీక్ తదితరులు చేరారు. గజ్వేల్ మండలం, దాతర్‌పల్లి సర్పంచ్ అభ్యర్థి తలారి స్వాతి స్వామి, అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, తోట గోపాలకృష్ణ, గూడూరు వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సుమన్, తలారి సత్యనారాయణ, తలారి సాయిబాబా ఆధ్వర్యంలో.. జూపల్లి మధు, వనం నరేష్, కంటే ప్రశాంత్, దుబ్బల రమేష్, దుబ్బల రాజు, దుబ్బల సిద్ధూ, జూపల్లి కృష్ణ తదితరులు చేరారు. జగదేవ్‌పూర్ మండలం బండతిమ్మాపూర్ గ్రామానికి చెందిన కీసరీ నరసింహ మరియు తిమ్మాపూర్ సర్పంచ్ అభ్యర్థి, నాయకులు పార్టీలో చేరారు. కాంగ్రెస్, బీఎస్పీల నుండి వచ్చిన నాయకులకు పార్టీలో సముచిత గౌరవం ఉంటుందని, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని హరీష్‌రావు సూచించారు.











